

# కథ అడ్డం తిరిగింది

'శైలజ'

"మనుషుల అప్పియరన్స్‌నిబట్టి వారి గుణగణాల్ని అంచనావేయడం కష్టం... అందుకే పూర్తి రెస్పాన్సిబిలిటీ అప్పగించేముందు కొత్తగా చేరిన అటెండర్ ప్రవర్తననూ, నిజాయితీనీ పరిశీలించడం ఎంతైనా అవసరం." మేనేజర్ రఘురామయ్య తన అసిస్టెంట్ సూర్యారావుకు చెప్తున్నారు.

* * *

అదొక చిన్న బ్రాంచ్ ఆఫీసు. ఆఫీసు పరిమాణం ఒక పెద్ద హాలు. మూల ఒక చిన్న చాంబర్. అది మేనేజరు రఘురామయ్యకు కేటాయించబడింది. హాలులో రెండు కుర్చీలు, రెండు టేబుల్స్, ఒక స్టూలు. పెద్ద టేబుల్ ముందున్న కుర్చీలో టైపిస్టు శ్యామల. శ్యామలకూ ఈ కథకూ ఏ సంబంధమూ లేదు. కాబట్టి ఆవిడ రంగు, రూపం, జడ వగైరాలను గురించిన వర్ణన ప్రస్తుతం అనవసరం. ఇక మిగిలిన ఆ స్టూలులో కూర్చోడానికీ, మేనేజరూ, వారి అసిస్టెంటూ పిలిచినపుడల్లా పలకడానికి, ఇతర పనులకూ అటెండర్ రాజును అప్పుడే అప్పాయింట్ చేసారు. ఈ అటెండర్ రాజుని గురించీ మేనేజరు తన అసిస్టెంట్‌తో చర్చిస్తున్నారు.

సూర్యారావు మేనేజర్ ఇన్‌స్ట్రక్షన్స్ అంతా విని బయటికొచ్చి తన కుర్చీలో కూర్చున్నాడు. బీరువా అంతా వెతికి తుప్పట్టిన కాలింగ్ బెల్ తీసి టేబిల్‌మీదుంచి నొక్కాడు.

"ఎస్‌సార్ !" వెంటనే అటెండర్ రాజు హాజరయ్యాడు.

"ఇందులో వెయ్యి రూపాయలూ, పే ఇన్‌స్లిప్ ఉన్నాయి" అంటూ ఒక కవరు తీసి రాజు చేతికందించాడు. "దీన్ని తీసుకొని ఎదురుగా ఉన్న బాంకులో డిపాజిట్ చేసి రావాలి."

'అలాగే సార్ !' అంటూ బాంక్ వైపు బయలుదేరాడు రాజు.

"మొదటి పరీక్షలో నెగ్గాడండి రాజా. నిన్న కావాలనినేనిచ్చిన ఎక్స్ట్రా వందరూపాయలని తిరిగిచ్చేసాడు. ఇవాళ రెండో పరీక్షలో ఎలా ప్రవర్తిస్తాడో చూడాలి" అంటూ తరువాత రోజు మేనేజరుకు తన రిపోర్టును సమర్పించాడు సుబ్బారావు.

సాయంత్రం అందరూ వెళ్ళేక సూర్యారావు రాజాని పిలిచి "నేనింటికి వెడుతున్నాను. నా టేబిల్‌మీద కాగితాలు చిందరవందరగా పడున్నాయి. వాటిని సర్ది షెల్ఫ్‌లో పెట్టి ఆఫీసు తలుపులేసెయ్" అనిచెప్పి వెళ్ళిపోయాడు.

రాజు టేబిల్‌మీద కాగితాలను సర్దడం మొదలుపెట్టాడు. కాగితాల మధ్య ఏదో గట్టిగా తగిలింది. తీసి చూశాడు. కాషియో పాకెట్ కాల్కులేటర్. జాగర్తగా తీసి దాచిపెట్టాడు.

మర్నాడు సుబ్బారావు రాగానే "సార్! తమ కాల్కులేటర్ టేబిల్‌పైనే వదిలేశారండీ నిన్న" అంటూ అందించాడు.

"నిన్న బీరువాలో పెట్టడం మరచిపోయానన్నమాట— ఈమధ్య మతిమరుపెక్కువయింది. జాగర్తగా తీసుంచినదుకు చాలా సంతోషం" అన్నాడు సూర్యారావు.

మేనేజర్ రాగానే రెండో పరీక్షలో కూడా రాజా తన నిజాయితీలో నెగ్గాడని విన్నవించాడు సూర్యారావు. రఘురామయ్య సంతోషించారు. "అయితే సరైన మనిషినే సెలక్టు చేసాం. ఇక నుంచీ బాధ్యతతోకూడిన పనులను రాజాకు అప్పగించవచ్చన్నమాట" అంటూ కాలింగ్ బెల్ నొక్కారు.

రాజు మేనేజర్ చాంబర్‌లో ప్రవేశించాడు. ప్రవేశిస్తూనే తన చేతిలోని కాగితాన్ని అందించాడు. మేనేజరు కాయితాన్ని విప్పి చదివారు. విభ్రాంతి చెందారు. అది రాజా రాజీనామా!

"అదేమిటయ్యా! ఉద్యోగంలో చేరి వారం రోజులైనా అవలేదు... నువ్వు సిన్సియర్‌గా పని చేస్తున్నావని ఇప్పుడే అనుకుంటున్నాను. అప్పుడే రాజీనామా చేస్తున్నావా! ఏమయిందసలు?" ఆశ్చర్యంగా అడిగారు.

"సార్! నేనిక్కడ చేరినప్పటినుండి చూస్తున్నాను. ఈ ఆఫీసులో అజాగ్రత్త ఎక్కువగా ఉంది. నిన్న బ్యాంకులో డిపాజిట్ చేయడానికిచ్చిన డబ్బు లెక్క సరిగాలేదు. విలువైన వస్తువులను కేర్‌లెస్‌గా వదిలేస్తున్నారు. రేపు ఏదైనా జరిగితే నామీదికొస్తుంది. ఇటువంటి వాతావరణంలో పని చేయడం చాలా కష్టమనిపించి రాజీనామా చేస్తున్నాను" అన్నాడు.

మేనేజర్ సూర్యారావుని చూశారు.

సూర్యారావు రాజాని చూసేముందే రాజా ఆ గదినుండి బయటపడ్డాడు. ★

## ఇవేమన పద్యాలు




పతుల గోరవేల సుతుల బడయనేల
వెతలు పడుటయెల్ల వెట్టితనము
నేలమన్న ఊయి నెత్తికెత్తినయట్లు
విశ్వదాభిరామ వినుర వేమ.

## కథ అడ్డం తిరిగింది

కౌంటర్‌లో పే ఇన్ స్లిప్ ఇచ్చి కవరులోంచి డబ్బుతీసి లెక్కపెట్టాడు. అనుమానమొచ్చింది. అందులో పదకొండొందల రూపాయలున్నాయి. మళ్ళీ లెక్కపెట్టాడు. అవును వంద రూపాయలు ఎక్కువగా ఉన్నాయి. వెయ్యి రూపాయలు జమచేసి వెంటనే తిరిగి వచ్చి సూర్యారావుతో 'మీరిచ్చిన కవరులో వంద రూపాయలు ఎక్కువగా ఉన్నాయండి' అంటూ తిరిగిచ్చేశాడు.

"అరెరె! నేను చూడలేదయ్యా! చాలా థాంక్స్!" అంటూ తనాడిన నాటకాన్ని కప్పిపుచ్చుకున్నాడు సూర్యారావు.